www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 354 ISSUE : 354 | గురువారం, 21 మే, 2026 THURSDAY, MAY 21, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ఎండ తీవ్రత నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

• కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలి • దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

2 లో..



## నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

• తెల్లవారుజామున పుష్కర స్నానం చేయనున్న కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి • వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు • 30 లక్షల నుంచి 40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా • నేడు కాళేశ్వరం వెళ్లనున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా • విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం • భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే20: సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు మిగతా 2లో..



• అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు • నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలి • ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలకు జూన్‌లో శంకుస్థాపన • పెట్టుబడుల ఆకర్షణకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట విభాగం • ఫ్యూచర్‌సిటీలో ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, సివిల్ సర్వీస్ అధికారులకు 500 ఎకరాల కేటాయింపు • 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు • జిల్లాలకూ ఐటీ కంపెనీలు వచ్చేలా చర్యలు • 3 నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టీ-ఫైబర్‌తో అనుసంధానం • ఐటీ, పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

## ఫ్యూచర్ సిటీ..నిర్మాణంలో రాజీ వద్దు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 20: ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో (కర్బన ఉద్గారాలు లేని) సిటీ తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం బోధి పెవిలియన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, మిగతా 2లో..



## పోలీసుశాఖ బలోపేతానికి పూర్తి సహకారం

2 లో..

• అవినీతిని మాత్రం సహించను.. బాధ్యతాయుత పోలీసింగ్ లక్ష్యం • ఎస్పీలు, ఐజీలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి • రాష్ట్రంలో మరిన్ని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు • పోలీసు వాహనాలన్నీ ఇకపై ఈవీలే • విజిలెన్స్‌కు మరిన్ని అధికారాలు: సీఎం



## జిల్లాలకూ ఐటి విస్తరణ

• 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి • హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు • డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ • ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు • అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

2 లో..



## కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృత్యువాత

• రెండు కటుంబాల్లో తీవ్ర విషాదం • జగిత్యాల జిల్లాలో ఘటన

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-మే20: జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్వింద్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మిగతా 2లో..

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

• సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల సాయం • నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



న్యూఢిల్లీ, మే 20: విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025‘26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014‘2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో మిగతా 2లో..



## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

• బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు • కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి • కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ

న్యూఢిల్లీ, మే 20: బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు. మిగతా 2లో..

## నా శవంపైనా కాషాయ జెండానే కప్పాలి

• బీజేపీ కార్యకర్త ఎవరైనా ఇదే కోరుకుంటారు • బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టింది మేమే • ఆ కోపంతోనే పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నారు • ఫేక్‌గాళ్ల ఆరోపణలపై స్పందించనక్కర్లేదు • కొడుకుపై ఆరోపణలొస్తే పోలీసులకు అప్పగించా • మీడియాతో బండి సంజయ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే20: ''నేను చనిపోయాక నా శవంపైనా కాషాయ జెండా కప్పాలన్నదే నా చివరి కోరిక. బీజేపీలో కమిట్‌మెంట్‌తో పని చేసే కార్యకర్త ఎవరైనా ఇదే కోరుకుంటారు'' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తాను కొత్త పార్టీ పెడుతున్నానని, కేంద్ర కేబినెట్ నుంచి తనను బర్తరఫ్ చేయబోతున్నారనే ప్రచారాలను ఆయన ఖండించారు. ఫేక్‌గాళ్ల ప్రచారాలపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి మిగతా 2లో..



## ఆసిఫాబాద్ గడ్డపై ఇందిరమ్మ పండుగ

• జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం • అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం • ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



2 లో..

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

• విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు • 59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్

చెన్నై, మే20: దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రి వర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో తెలియజేశారు. మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 354 వార్త వేదిక సూర్య || గురువారం, 21 మే, 2026 ||

## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ‘మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి‘భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి‘శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నా శవంపైనా కాషాయ జెండానే కప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్‌కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ‘సంజయ్.. ఆప్ సంఘర్ష్ కరో.. హమ్ తుమ్హారే సాథ్ హై’ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంజయ్‌తో సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నేతలతో కలిసి సంజయ్ మీడియాతో మాట్లాడారు. తాను కొత్త పార్టీ పెడుతున్నానన్న ప్రచారంపై స్పందిస్తూ.. ఫాల్తుగాళ్లు చేసే ప్రచారాలకు స్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. క్యాబినెట్ నుంచి తనను తొలగించబోతున్నారనే వార్తలపై వ్యంగ్యంగా స్పందిస్తూ.. ‘‘బీఆర్ఎస్ ఎంపీల మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తోందేమో.. అందుకే కేసీఆర్, కేటీఆర్ నన్ను బర్తరఫ్ చేయాలని నిర్ణయించి ఉంటారు’’ అని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టామన్న కోపంతోనే ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ‘‘భగీరథ్ కేసు కోర్టు పరిధిలో ఉంది. పోలీసులు విచారణ కోరితే నేనే నా కొడుకును అప్పగించాను. నేను ప్రజల మధ్య ఉన్నాను. కానీ సోషల్ మీడియాలో నాపై విషప్రచారం చేస్తున్నారు. ఎన్ని తప్పుడు కథనాలు ప్రచారం చేసినా ప్రజలు బీజేపీతోనే ఉంటారు’’అని స్పష్టం చేశారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే20:

తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆరఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపైప్రత్యేకశ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేం ద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలన్నారు.

# ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాజీ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువ చ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్–1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ బయట కూడా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల (జీసీసీలు) ఏర్పాటు కోసం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించాలని, ఈ మేరకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలన్నారు. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలని.. ‘బియాండ్ క్యూర్’ (కోర్ అర్బన్ రీజియన్) ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ విస్తరణ పెద్దగా లేని చోట్ల కూడా డేటా సెంటర్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని.. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రహదారుల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూడు నెలల్లో టీ ఫైబర్‌కు అనుసంధానం కావాల్సిందేనని స్పష్టం చేశారు. దీనిపై త్వరలో సమీక్ష నిర్వహించాలని సీఎస్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే టీ–ఫైబర్‌కు మారిన ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.54 కోట్ల ఆర్డర్లు వచ్చినట్లు సంబంధిత అధికారులు సీఎంకు తెలిపారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు కలుసుకున్నారు. ఎంసీఆర్ హెచఆర్‌డి బోధి పెవిలియన్‌లో వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో సంస్థ వైస్ చైర్మన్ శాంతి కుమారి,కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణిలు కూడా పాల్గొన్నారు.

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్‌జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో ‘ఏఐ సిటీ’ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త ‘డేటా సిటీ’ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ‘లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సవిపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ‘ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోదీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీతో కంపెనీలు ఎంఓయులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ‘ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ‘ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

## పోలీసుశాఖ బలోపేతానికి పూర్తి సహకారం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 20:

బాధ్యతాయుతమైన పోలీసింగ్ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పోలీసుశాఖ బలోపేతానికి అన్ని విధాల సహకరిస్తానని, అవినీతిని మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లోని బోధి పెవిలియన్‌లో సీఎం బుధవారం పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆలోచనలను పంచుకోవాలన్నదే ఈ సమావేశ ఉద్దేశమని చెప్పారు. పోలీసుశాఖలో జవాబుదారీతనం మరింత పెరగాలని, వ్యవస్థలో అందరూ భాగస్వామ్యులేనన్నారు. ఎవరైనా హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్లాలంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సిందేనని చెప్పారు. జిల్లా ఎస్పీలు, ఐజీ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదన్నారు. పోలీసుశాఖలో ఉన్న అన్ని వాహనాలను త్వరలో ఈవీకి మార్చాలని సీఎం ఆదేశించారు. ఫోరెన్సిక్ విభాగాన్ని వచ్చే పదేళ్ల అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేయాలని, డ్రోన్ పోలిసింగ్‌ను, సీసీ కెమెరాలను పెంచుకోవాలని తెలిపారు. ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచడం కోసం ఇప్పటికే కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని గుర్తు చేశారు. రహదారి భద్రత, ట్రాఫిక్ విభాగాలను ఒకే యూనిట్ కిందికి తీసుకురావాలని, ఆహారకల్తీ నివారణకు ప్రత్యేక చట్టం అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని, వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠాలపై విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ చెప్పారు. విజిలెన్స్ విభాగానికి మరిన్ని అధికారాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సైబర్ క్రైం నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అధ్యయనం చేసి ప్రత్యేక నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. పోలీసు రిక్రూట్‌మెంట్, శిక్షణ దశలోనే సైబర్ క్రైం నిపుణులు పోలీసు శాఖలోకి వచ్చే విధంగా నూతన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో సైబర్ క్రైంపై ప్రత్యేక కోర్సు ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్ అమ్మకాలను పూర్తిగా అడ్డుకోవాలని, డ్రగ్స్ బాధితుల కోసం డీ అడిక్షన్ సెంటర్లను పెంచాలని సీఎం సూచించారు. పోలీసుశాఖలో ఎస్సై నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తర్వాత రెండేళ్లపాటు ఇతర విభాగాల్లో పని చేయాలని, ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డీజీపీని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

### అగ్నిప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపకశాఖ ప్రణాళిక రూపొందించుకుని అడుగులు వేయాలని సీఎం పేర్కొన్నారు. పురపాలకశాఖ, హైడ్రాతో సమన్వయం చేసుకుని వచ్చే నెల 15వ తేదీలోగా సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అగ్నిమాపకశాఖను ఆదేశించారు. నాలాల నిర్వహణలో మెట్రో వాటర్ వర్క్స్‌తో సమన్వయం చేసుకోవాలని, మ్యాన్‌హోల్స్ నిర్వహణపై పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, మునిసిపల్ విభాగాలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో అడ్డగోలుగా ఫ్లెక్సీలు కడుతుంటే సంబంధిత విభాగాలు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాత్రి పూట గస్తీని మరింత పెంచాలని, విజిబుల్ పోలీసింగ్‌లో ఇది అత్యంత ముఖ్యమని చెప్పారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

## జిల్లాలకూ ఐటి విస్తరణ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే20:

ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ‘బియాండ్ హైదరాబాద’ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని

## ఆసిఫాబాద్ గడ్డపై ‘ఇందిరమ్మ పండుగ’

కొమరం భీమ్ ఆసిఫాబాద్, (వార్త వేదిక సూర్య)-మే20:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక ‘ఇందిరమ్మ ఇండ్లు’ రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మధ్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సవిక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సవికృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026‘28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్టానిక్ విడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)



కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆరఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. విడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

’ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళనాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇది మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశిరచిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం’ అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగిస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయుఎంఎల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

సంచిక: 354 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ గురువారం, మే 21, 2026 ||

# యువత క్రీడల్లో రాణించాలి




## రామన్న జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ముద్దుబిడ్డ టైగర్ మా అన్న ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్, గౌరవ సలహాదారులు ఉడుగు వెంకటేష్ గౌడ్, మంద శంకర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, పోలోజు భాస్కరా చారి, కోక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, వార్తా వేదిక సూర్య



చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో 1994-95 ఎస్ ఎస్ సి విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలిశారు. ఇన్ని సంవత్సరాల తర్వాత విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు చదువుకున్నప్పటి చిన్ననాటి గుర్తులు గుర్తు చేసుకుంటూ ఆనందంతో ఒకరోజు మొత్తం గడిపారు. వారికి చదువు చెప్పిన గురువులు బోయ అంజయ్య, శంకర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1994-95 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, జలమండలి ఎండి అశోక్ కు మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక వినతి

సికింద్రాబాద్, మే 20(వార్త వేదిక సూర్య)





మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, జలమండలి ఎండి అశోక్ ను బుధవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మర్యాద పూర్వకంగా కలిసి మోండా మార్కెట్ డివిజన్ పరిధిలో ఉన్న 8 కోట్ల సిసి రోడ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డివిజన్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలను ఇబ్బంది పెడుతూ జరుగుతున్న పనులను అడ్డుకుంటూ అరాచకాలు చేస్తున్నారని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ సమస్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దినికి సంచిత్ గంగ్వార్, జలమండలి ఎండి అశోక్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు

### గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం

### ఏఎస్ఎల్ ముదిరాజ్ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులను అభినందించిన కాసాని జ్ఞానేశ్వర్, వీరేష్

హైదరాబాద్ :- వార్తా వేదిక సూర్య

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పరిధిలోని లేమూరు గ్రామంలో నిర్వహించిన ఏఎస్ఎల్ ముదిరాజ్ ప్రీమియర్ లీగ్ సీజన్-4 విజయవంతంగా ముగియడం పట్ల అఖిలభారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, కబడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ కాసాని వీరేష్ హర్షం వ్యక్తం చేశారు. లీగ్ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన నిర్వాహకులు వారిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాముఖ్యత, గ్రామీణ యువతలో ప్రతిభాభివృద్ధిపై వారు ప్రత్యేకంగా మాట్లాడారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా యువత భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. గ్రామీణ యువతకు సరైన వేదికలు కల్పిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని విశ్వాసం వ్యక్తం చేశారు.





ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మండల స్థాయి, జిల్లా స్థాయిలో మరింత విస్తృతంగా పోటీలు నిర్వహించాలని కాసాని వీరేష్ సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, సదుపాయాల అభివృద్ధికి సమాజం మొత్తం సహకరించాలని కోరారు.

ఏఎస్ఎల్ ముదిరాజ్ ప్రీమియర్ లీగ్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బొద్రమోని నరేందర్ తో పాటు నిర్వాహకులు ఢిల్లీ బాలకృష్ణ, ఎడ్ల వెంకటేష్, కాలువ త్రినాథ్, ఎడ్ల బాలకృష్ణ, భాషమోని మురళి తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మే 20 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లింగారెడ్డిగూడెం 1 వార్డు లో దివిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకం ను బుధవారం మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం రక్షిత మంచి పథకం ఏర్పాటు చేసిన దీవి స్ యజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి 1 వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, దివిస్ కిషోర్ గోపి మరియు మాజీ కౌన్సిలర్ కొరగాని లింగస్వామి ఎస్ వెంకట్ రెడ్డి ఎస్ యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నల్ల పర్వతాలు యాదవ్ ఈశ్వర్ గౌడ్ ఊదరి యాదయ్య భగవంతు రెడ్డి గణేష్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ నినో నీడలో మనిషి - మంజుల పత్తిపాటి

అడవుల గుండెలో గొడ్డలి గాయంతో
స్వచ్ఛమైన చల్లని గాలి ఆవిరి అయిపోయింది..!
కాలుష్యపు పొగలు ఎగసి
పక్షుల పాటల మాధుర్యం
మాయమైపోయింది..!

పచ్చదనం పెరిగితే చల్లని రేపు వస్తుంది అని
గ్రహించలేకపోతున్నాం..!
పచ్చని పంట పొలాలను వెంచర్లు చేస్తూ...
నేలతల్లి శరీరానికి తూట్లు పొడుస్తున్నాం
అని గ్రహించలేకపోతున్నాం..!

ఎల్ నినో ప్రకృతి శ్వాసలో పుట్టిన అలజడే
కాని .. మన పాపాల వేడితో అది ప్రళయగర్జనయి
మన మీదకు వస్తుంది..!
ఒక వైపు ఎండల తుపాను నేలని కాలుస్తుంటే...
మరో వైపు వరదల రాక్షసి ఊర్లను ముంచేస్తుంది
ఇది ప్రకృతి కోపం కాదు మనం చేసిన పాపం
ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..!

కాబట్టి ఇప్పటికైనా మేలుకో మనిషీ...
ఒక మొక్క నాటు...
భూమి నవ్వేలా ప్రేమతో మొక్కను కాపాడి...
బావితరాల భవిష్యత్తును నిలబెట్టు..!



రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.

## మెడికల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాపుల బంద్




చౌటుప్పల్ మే 20 వార్తా వేదిక సూర్య

ఆల్ ఇండియా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ సమ్మె ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ షాపులు బంద్ నిర్వహించారు అనంతరం అసోసియేషన్ సభ్యులు కలిసి చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ పాల్గొని మాట్లాడుతూ ఆన్లైన్లో మందులు తీసుకోరాదని ఆన్లైన్ వ్యాపారం బందు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అయ్యాడపు ప్రతాప్ రెడ్డి కార్యదర్శి తిరందాస్ వెంకటేష్ ఉపాధ్యక్షుడు గర్దాస్ నరసింహ దౌడల రమేష్ తూర్పునూరు వెంకటేష్ మరియు కార్యవర్గ సభ్యులు కటికం ప్రశాంత్ రచ్చ వెంకటరమణ భాస్కర్ శ్రీకాంత్ వినోద్ కుమార్ రాజు గణేష్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

### ప్రజల ఆరోగ్య రక్షణ కోసమే కెమిస్టుల పోరాటం

### చిన్న వ్యాపారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య)




మైలార్ దేవ్ పల్లి మెడికల్ షాప్ ఓనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా కెమిస్ట్స్ స్ట్రైక్‌కు స్థానిక మెడికల్ షాప్ యజమానులు భారీగా మద్దతు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత, చిన్న వ్యాపారుల పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్ చేపట్టినట్లు అసోషియేషన్ నాయకులు తెలిపారు. ఆన్‌లైన్ మందుల విక్రయాల వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్‌లతో మార్కెట్‌ను ఆక్రమించడం వల్ల స్వయం ఉపాధిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మందుల విక్రయాలను అరికట్టడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని, మెడికల్ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. "ప్రజల ఆరోగ్య సేవలో మెడికల్ షాపులు ఎల్లప్పుడూ ముందుం టాయి...




మా హక్కుల కోసం, ప్రజల భద్రత కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామల సత్యనారాయణ, పాము శేఖర్, ప్రమోద్, గుండా శ్రీనివాస్, కొండల్ రెడ్డి, పుణీత్, రామారావు, ప్రభాకర్, ప్రశాంత్, భాస్కర్, లక్ష్మీకాంత్, పులి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## మసున లక్ష్మణ్ ఫోన్ ఫిర్యాదుతో వెంటనే స్పందించిన శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ

మైలర్ దేవ్ పల్లి,మే 20 ( వార్త వేదిక సూర్య ) :

జల్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో గత వారం రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లి ఇళ్లల్లోకి ప్రవేశిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్యపై మసున లక్ష్మణ్ ఫోన్ ద్వారా శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు ఫిర్యాదు చేయగా, ఆమె వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ సూపర్వైజర్ మోయిన్ బాబా ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సిబ్బంది ని సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైనేజీ మెయిన్ హోల్‌ను తెరిచి వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. దీంతో కాలనీలో నెలకొన్న సమస్యకు ఉపశమనం లభించింది. గత వారం రోజులుగా సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, పలుమార్లు అధికారులకు తెలిపినా పరిష్కారం కాలేదని బస్తీ వాసులు తెలిపారు. అయితే మసున లక్ష్మణ్ ఫోన్ ద్వారా సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన రెండు గంటల్లోపే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బస్తీ నివాసులు శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సంచిక: 354 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ గురువారం, మే 21, 2026



## కళ్యాణి లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మే 20(వార్త వేదిక సూర్య)

పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించేలా వత్తిడి తెస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ మున్సిపల్ డివిజన్లకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం సితాఫలమండీ లోని టీ.ఆర్.టీ. క్వార్టర్స్ లోని రూ:81 లక్షల విలువగల రూపాయలను లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని ప్రతీ ఇంటికీ వివిధ సంక్షేమ పథకాలను అందించగాలిగామని, అన్ని వర్గాలకు చెందిన వారికీ ప్రయోజనం చేకూర్చ గలిగామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు తమ హామీలను నెరవేర్చి ప్రజలకు మేలు కలిగించాలని డిమాండు చేశారు. మారేడుపల్లి తాసిల్దార్ అస్మతుల్లా ఖాన్, మాజీ కార్పొరేటర్లు డాక్టర్ కంది శైలజ శ్రీకాంత్, డాక్టర్ హేమ సామల, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### మైలార్ దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతె లియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 20 న బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు టోలిచౌకీ నిజాం కాలనీకి చెందిన మహ్మద్ అతిక్ పాషా (35), సివిల్ ఇంజనీర్, ఫిర్యాదు చేశారు. అతను పని చేస్తున్న అవలోన్ అన్మోల్ అపార్ట్‌మెంట్ నిర్మాణ భవనం పక్కన ఉన్న కార్మికుల శిబిరం వద్ద మరుగుదొడ్ల వైపు నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో కార్మికులతో కలిసి పరిశీలించగా, మరుగుదొడ్ల సమీపంలోని ఓపెన్ సెప్టిక్ ట్యాంక్‌లో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బోర్లపడి తేలియాడుతూ కనిపించినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి ఎడమ చేతిపై "అమ్మా, దేవా", కుడి చేతిపై "ఆర్ఆర్ఆర్, ఎం. రాము" మరియు ఛాతిపై "దేవ" అనే పచ్చబొట్లు ఉన్నట్లు గుర్తించారు. మృతుడు నలుపు రంగు ప్యాంటు, నలుపు రంగు చొక్కా ధరించి ఉండగా, ఎత్తు సుమారు 5.6 అడుగులు, వయస్సు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు.ఫిర్యాదు మేరకు మైలార్ దేవ్‌పల్లి పోలీసులు కేసు నం.535/2026ను బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గుర్తుతెలియని ఈ మృతదేహానికి సంబంధించిన సమాచారం ఎవరికి తెలిసినా మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సెల్ నం. 8712680419 లేదా దర్యాప్తు అధికారి డబ్ల్యూఎస్ఐ జయలక్ష్మి సెల్ నం. 8712554096 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## త్రీయాన్స్ యాదవ్ జన్మదిన వేడుకలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 20 (వార్తా వేదిక సూర్య ):-



చింతపల్లి మండల పరిధిలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ జరిగిన గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఏషమోని రాములమ్మ, యాదయ్య యాదవ్ మనవడు గణేష్ యాదవ్ కుమారుడు త్రియాన్స్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్

# అత్తాపూర్‌లో అర్ధరాత్రి కలకలం





### యువతి కిడ్నాప్?

### నలుగురు యువకుల ఘాతుకం: థార్ కారులో బలవంతంగా అపహరణ

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌లో మంగళవారం అర్ధరాత్రి ఘోర వికృతం చోటుచే సుకుంది. ఓ యువతిని నలుగురు గుర్తుతెలియని యువకులు బలవంతంగా కారులో ఎక్కించుకుని అపహరించుకుపోయిన ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది.స్థానికుల అప్రమత్తత.. పోలీసుల చేజింగ్ పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం... అర్ధరాత్రి సమయంలో పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 143 సమీపంలో ఒక యువతి వెళ్తుండగా, నంబర్ ప్లేట్ లేని నలుపు రంగు థార్ కారులో వచ్చిన నలుగురు యువకులు ఆమెతో ఘర్షణకు దిగారు. యువతి ప్రతిఘటించినప్పటికీ, ఆమెను బలవంతంగా కారులోకి లాగి వేగంగా దూసుకెళ్లారు. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి 'డయల్ 100' ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అత్తాపూర్ పెట్రోలింగ్ పోలీసులు రంగంలోకి దిగి సదరు కారును వెంబడించారు. అత్తాపూర్ ప్రధాన రహదారి నుండి ఆరంఘర్ చౌరస్తా వరకు కిలోమీటర్ల మేర సినీ ఫక్కీలో చేజ్ చేశారు. అయితే, నిందితులు మితిమీరిన వేగంతో కారును నడుపుతూ, అర్ధరాత్రి చీకటిని ఆసరాగా చేసుకుని పోలీసుల కళ్లు కప్పి పరారయ్యారు. దర్యాప్తుకు సవాల్‌గా మారిన 'నెంబర్ ప్లేట్'నిందితులు ప్రయాణించిన థార్ కారుకు ముందు, వెనుక నంబర్ ప్లేట్లు లేకపోవడంతో వారిని గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి, పిల్లర్ నంబర్ 143 పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటల వరకు పోలీసులు ఘటనా స్థలంలోనే ఉండి వివరాలు సేకరించారు.అసలు కిడ్నాపేనా?ఈ ఘటనపై అత్తాపూర్ పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, ఇప్పటివరకు బాధితురాలికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభ్యం కాలేదు. అటు పోలీస్ స్టేషన్‌లో కూడా యువతి అదృశ్యంపై ఎలాంటి ఫిర్యాదు అందకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇది నిజంగానే కిడ్నాపా? లేక తెలిసిన వారే ఎవరైనా వ్యక్తిగత కారణాలతో తీసుకెళ్లారా? అనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 8 కిలోల గాంజా స్వాధీనం

### బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి అరెస్ట్

### లగేజీ బ్యాగ్ స్కానింగ్‌లో గుట్టురట్టు

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో కస్టమ్స్ అధికారులు భారీగా గాంజాను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న ఓ ప్రయాణికుడి లగేజ్ బ్యాగేజీలో సుమారు 8 కిలోల గాంజాను గుర్తించారు. విమానా శ్రయంలో సాధారణ తనిఖీల్లో భాగంగా ప్రయాణికుడి లగేజ్‌ను స్కానింగ్ చేస్తుండగా అధికారులకు అనుమానాస్పద వస్తువులు కనిపిం చాయి. దీంతో అప్రమత్తమైన కస్టమ్స్ సిబ్బంది సదరు బ్యాగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో బ్యాగేజీలో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన గాంజాను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు తీవ్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ గాంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చాడు, నగరంలో ఎవరికి సరఫరా చేయాలనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దీని వెనుక ఏవైనా అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాల హస్తం ఉందా అనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు.ఇటీవల అంతర్జాతీయ విమానాశ్రయాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్టులో నిఘాను ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు.









# అత్తాపూర్ 'కిడ్నాప్' కలకలం సుఖాంతం

### అంతా స్నేహితుల గొడవే!

### మలక్‌పేటలో సురక్షితంగా ఉన్న యువతి..

### ఊపిరి పీల్చుకున్న పోలీసులు

### 'ఫోన్ పే' లావాదేవీ ఆధారంగా గుట్టు విప్పిన రాజేంద్రనగర్ కాప్స్

### అది కిడ్నాప్ కాదు.. స్నేహితుల మధ్య వివాదం: డీసీపీ శ్రీనివాస్




మైలర్ దేవ్ పల్లి,మే 20 ( వార్త వేదిక సూర్య ) :

మంగళవారం అర్ధరాత్రి అత్తాపూర్‌లో తీవ్ర కలకలం రేపిన 'యువతి కిడ్నాప్' ఉదంతం ఎట్టకేలకు సుఖాంతమైంది. సదరు యువతి సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు భావించినట్లుగా అది కిడ్నాప్ కాదని, స్నేహితుల మధ్య జరిగిన వివాదమేనని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ అధికారికంగా స్పష్టం చేశారు. ఘటన జరిగిన అనంతరం రంగంలోకి దిగిన అత్తాపూర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు. యువతి కారు ఎక్కడానికి కాసేపు ముందు అత్తాపూర్ పరిధిలోని 'రత్నదీప్' సూపర్ మార్కెట్‌లో కొన్ని వస్తువులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఆమె 'ఫోన్ పే' ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడంతో, ఆ మొబైల్ నెంబర్ ఆధారంగా బాధితురాలు మలక్‌పేటకు చెందిన యువతిగా పోలీసులు నిర్ధారించుకున్నారు.వెంటనే ఆ ఫోన్ నెంబర్ సిగ్నల్స్ ఆధారంగా మలక్‌పేటలోని ఆమె నివాసానికి వెళ్లిన పోలీసులకు, యువతి అక్కడ సురక్షితంగా ఉన్నట్లు కనిపించడంతో కేసు ఒక్కసారిగా మలుపు తిరిగింది. యువతిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆమెను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ కార్యాలయానికి తరలించారు. డీసీపీ శ్రీనివాస్ సమక్షంలో మహిళా పోలీసులు యువతి నుంచి అధికారిక స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. "యువతిని ఎవరూ కిడ్నాప్ చేయలేదు. థార్ కారులో వచ్చిన వారు ఆమెకు ముందే తెలిసిన స్నేహితులే. వారి మధ్య జరిగిన చిన్నపాటి గొడవ కారణంగానే కారులో బలవంతంగా తీసుకెళ్లినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. యువతి ప్రస్తుతం సురక్షితంగా ఉంది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని, మరిన్ని వివరాలను అతి త్వరలోనే వెల్లడిస్తామని" ఆయన మీడియాకు తెలిపారు.అర్ధరాత్రి హైడ్రామాకు తెరపడటంతో అటు పోలీసులు, ఇటు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



## పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :



అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల పరిధిలోని పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి జనచైతన్య ఫేజ్-1, ఫేజ్-2, పరమారెడ్డి హిల్స్, సిరిమల్లె కాలనీ ప్రాంతాలలో ఉన్న పార్కులను పరిశీలించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు కొనసాగుతున్న మూడు పార్కులలో చేపడుతున్న పనులను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, చిన్నారులు ఆడుకోవడానికి, పాదచారులు మార్నింగ్ వాక్ చేయడానికి అనుకూలంగా పార్కులను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. పార్కులు, కాలనీల పరిసరాలు పరిశుభ్రంగా మరియు పచ్చదనంతో ఉండటం ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఇంచార్జ్ ఎస్ఈ నరేందర్ గౌడ్, అత్తాపూర్ మరియు రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, బి. సురేందర్ రెడ్డి, అర్బన్ బయోడైవర్సిటీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్, మేనేజర్లు అశోక్ తదితరులు పాల్గొన్నారు.జనచైతన్య కాలనీ, పరమారెడ్డి హిల్స్ ప్రాంతాల్లోని పార్కులను జోనల్ కమిషనర్ బృందం పరిశీలించింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :







ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచే స్తోందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.జీహెచ్ఎంసీ 122 డివిజన్‌కు చెందిన దుద్దు కిరణ్‌కు రూ.60 వేల చెక్కును, ఇందిరమ్మ కాలనీ నివాసి మాన్య నాయక్‌కు రూ.60 వేల చెక్కును, లక్ష్మణ్ నాయక్‌కు రూ.29 వేల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, చేగురి రాజు, గోపాల్ నాయక్

# దుర్గానగర్‌లో ఘనంగా ప్రారంభమైన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్ నెస్ట్ కేఫ్



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**మైలర్ దేవ్ పల్లి, మే 20 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్ నెస్ట్ కేఫ్ ను బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

కేఫ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి యజమాని యంజాల నగేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఫ్‌లో అందుబాటులో ఉంచిన ఆహార పదార్థాలు, వినియోగదారులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపార సంస్థలను ప్రారంభించడం ఆనంద దాయకమని అన్నారు. ఇటువంటి ఆధునిక కేఫ్‌లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తాయని తెలిపారు. వ్యాపార రంగంలో యువత మరింత ముందుకు రావాలని, ప్రభుత్వం కూడా వ్యాపా రాభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు. రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్



నెస్ట్ కేఫ్" లో కుటుంబ సభ్యులు, యువత కోసం ప్రత్యేక వాతావరణం, రుచికరమైన ఆహార పదార్థాలు, తక్షణ ఆహార వంటకాలు మరియు కేఫ్ సదుపాయాలు అందుబాటులో ఉండనున్నాయని నిర్వాహ కులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి



## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బి.ఏ.ఎస్) క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే బి.ఏ.ఎస్ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో బి.ఏ.ఎస్ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి బి.ఏ.ఎస్ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


నల్లగొండ పట్టణం లోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో బి.ఏ.ఎస్ స్కీం అమలు చేయాలని కోరారు.

1. ఎస్పిఆర్ స్కూల్, 2. ఎంవిఆర్ స్కూల్, 3. ఏకలవ్య స్కూల్, 4. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్, 5. లిటిల్ ఫ్లవర్ స్కూల్, 6. నారాయణ స్కూల్, 7. శ్రీ చైతన్య స్కూల్, 8. గౌతమ్ మోడల్ స్కూల్, 9. వేదాంత స్కూల్, 10. గీతం మోడల్ స్కూల్, 11. మూర్తి స్కూల్, 12. స్రవంతి స్కూల్, 13. విపస్య స్కూల్, 14. ఓక్ ట్రీ స్కూల్

దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి బి.ఏ.ఎస్ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ జిల్లా నాయకులు, మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఐఎన్టీయూసీ మహిళా అధ్యక్షురాలిగా గోలి శ్రావణి రెడ్డి నియామకం





**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )**
నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ మహిళా అధ్యక్షురాలిగా గోలి శ్రావణి రెడ్డి నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గోలి శ్రావణి రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లాలో ఐఎన్టీయూసీ మహిళా విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్గనైజర్ సెక్రటరీ ఎర్రగోని నాగన్న, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ వనమల రమేష్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ , బెజవాడ రవికుమార్ కట్ట శ్రీలత తదితరులు పాల్గొన్నారు. నియామకం పై గోలి శ్రావణి రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గుర్రంపోడ్ కె. జి. బి.వి బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో ఖాళీలు

## ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ

**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )**
గుర్రంపోడ్ లోని కె. జి. బి.వి బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో కంప్యూటర్ సైన్స్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ పేర్కొన్నారు. అలాగే 6 వ తరగతి లో 40 సీట్లు,7 వ తరగతి లో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.



ఆసక్తి ఉన్న విద్యార్థులు 9963185587 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అర్హులైన ఉపాధ్యాయ, లెక్చరర్ బృందం ఉన్నారని, విద్యార్థులకు ఉచిత టెక్స్ట్ బుక్స్, నోట్స్ బుక్స్, యూనిఫామ్ ఇస్తామని అన్నారు. కంప్యూటర్, క్రాఫ్ట్ విద్య తో పాటు ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్పుతున్నామని తెలిపారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తున్నామని, విద్యార్థులను మా పాఠశాలలో చేర్పించండి. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని అన్నారు.

# జి. ఎడవెల్లి ధాన్యం సేకరణ కేంద్రం లో రెండు రకాల ట్రక్ షీట్ల తో మోసం


### అన్నపర్తి ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇంతవరకు 25% కొనుగోళ్లు కూడా జరుపలేదు

### స్థానిక నాయకులు, ధాన్యం సేకరణ నిర్వాహకుల తో కుమ్మక్కై బయట రాష్ట్రం నుండి వచ్చిన ధాన్యాన్ని కొంటున్నారు

### నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )**







కొన్ని కేంద్రాలలో ధాన్యం సేకరణ లో అక్రమాలు జరుగుతున్న విషయాన్ని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ ని వారి కార్యాలయంలో కలిసి..ఆధారాలతో సహా.. వారికి అందించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనగల్ మండలం జి. ఎడవెల్లి గ్రామం లోని ధాన్యం సేకరణ కేంద్రం లో రెండు రకాల ట్రక్ షీట్ల తో రైతులను మోసం చేస్తున్నారని. రైతులకు ఇచ్చే ట్రక్ షీట్లో ఒక రకమైన తూకం, మిల్లర్ దగ్గర నుంచి మరో రకమైన తూకంతో ట్రక్ షీట్లు ఇస్తున్నారని, అందుకు సంబంధించిన ఆధారాలు కలెక్టర్ కి అందజేసి వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తిప్పర్తి మండలం లోని మర్రిగూడెం, తిప్పర్తి, ఇందుర్లూరు,మామిడాల.. తదితర ధాన్యం సేకరణ కేంద్రాలకు, బయట రాష్ట్రం నుండి ధాన్యం వస్తుందని, స్థానికంగా ఉన్న నాయకులు, ధాన్యం సేకరణ నిర్వాహకులతో కుమ్మక్కై ఆ ధాన్యాన్ని కొంటున్నారని. దీనిపై మా నాయకులు ఆధారాలతో బయటపెట్టిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా నల్గొండ మండలం అన్నపర్తి ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇంతవరకు 25% కొనుగోళ్లు కూడా జరుపలేదని, కలెక్టర్ వెంటనే వీటి పై స్పందించి తగు చర్యలు తీసుకొని ధాన్యం సేకరణ ను వేగవంతం చేయాలని కోరారు. కలెక్టర్ వీటన్నిటి పై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, అన్నెపర్తి సర్పంచ్ మేక అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎలుక శ్రీనివాస్ రెడ్డి, పెటిక కరుణ్ జయరాజ్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# వారసత్వ సంపదకు ఉచిత ప్రవేశం..

## పానగల్లు మ్యూజియంలో సందర్శకుల సందడి

**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )**



ప్రజా పాలన ప్రగతి ప్రమాణిక లో భాగంగా రాష్ట్ర వారసత్వ, పురావస్తు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారసత్వ వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని పానగల్లు మ్యూజియంలో సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పించడంతో పర్యాటకులు, విద్యార్థులు, చరిత్రాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

మ్యూజియంలో ప్రదర్శనలో ఉన్న చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మ్యూజియం సిబ్బంది ఎండి గౌస్ సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఇదిలా ఉండగా వారసత్వ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర వారసత్వ శాఖ సంచాలకులు అర్జున్ రావు, అదనపు సంచాలకులు నాగలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, పర్యాటకులు, చరిత్రాభిమానులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

**వారోత్సవాల షెడ్యూల్ ఇలా..**

మే 20 హెరిటేజ్ వాక్కు

మే 21 -- హెరిటేజ్ వాక్, వారసత్వ ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పోస్టల్ కవర్ ఆవిష్కరణ

మే 22 -- చారిత్రక ప్రదేశాల్లో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం

మే 23 -- ముగింపు వేడుకలు

వారసత్వ సంపదను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ వారోత్సవాలు ప్రజల్లో చారిత్రక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు నిర్వహించాలి

## -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ మే 20 (వార్తా వేదిక సూర్య ):-**
ఎల్లుండి దేవరకొండ నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాలని ఆయన కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన పడుతున్నారు అని ఆయన అన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు. మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు. అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు. పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు



# నేరడ గొమ్మ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సాయం

## అందజేసిన దేవరకొండ నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు వడిత్య రమేష్

దేవరకొండ మే 20 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేడు గుమ్మ మండలం నివాసం కొత్తపెల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త నూతన గృహ నిర్మాణాన్ని ట1.00.000ఊ ఒక లక్ష రూపాయల అర్థిక సహాయం అందజేత – బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్యా రమేష్ బుధవారం రోజు నేరడ గుమ్మ మండలం కొత్తపల్లి కృష్ణ తండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త కేతావత్ హార్య నాయక్ నివాసం లేక చిన్న పూరి గుడిసెల్లో నివాసం ఉంటూ ఇబ్బంది పడుతున్న కార్యకర్త నూతన గృహ నిర్మాణనికి తమ వంతు సహాయంగా బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్యా రమేష్ గారు ట1.00.000ఊ ఒక లక్ష రూపాయల అర్థిక సహాయాన్ని గ్రామ పెద్దలు బి ఆర్ ఎస్ నాయకులు సమక్షంలో అందజేశారు

అనంతరం వారిని శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లోకాసని తిరుపతయ్య. కేతవత్ ఫుల్ సింగ్ నాయక్.. శిరమునీ నరసింహ బి ఆర్ ఎస్ పార్టీ కొత్తపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కాసాని ఈదయ్య గౌడ్ పిఎసిఎస్ డైరక్టర్ రమేష్. బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కొత్తపల్లి కృష్ణయ్య. మాజీ సర్పంచ్ శంకర్. భరత్ మద్ది గైర్యా శ్రీనివాస్. జగ్గయ్య నాయక్. పాండు. అనిల్. వార్డు సభ్యులు గోదా సిద్దయ్య. వనం విజయ్. బీమా నాయక్. బాలు నాయక్. రమేష్. తావుర్య నాయక్. చందు నాయక్. లక్పతి నాయక్. అమర్ సింగ్ నాయక్. శ్రీను. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నీట్ యూజీ 2026 పరీక్ష మళ్లీ నిర్వహణకు ఎన్టీఏ నిర్ణయం

## సమగ్ర విచారణ కోసం సీబీఐకి అప్పగింత

## త్వరలో కొత్త తేదీలు ప్రకటిస్తామని వెల్లడి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రాసిన నీట్ యూజీ 2026 ప్రవేశ పరీక్షపై కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మే 3న నిర్వహించిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారికంగా ప్రకటించింది. పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని, కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది.

పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 8న ఈ అంశాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎన్టీఏ తెలిపింది. కేంద్ర ఏజెన్సీలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల నుంచి అందిన సమాచారం, దర్యాప్తు నివేదికల ఆధారంగా పరీక్ష ప్రక్రియ విశ్వసనీయతను కాపాడలేమని నిర్ధారణకు వచ్చినట్లు పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఎన్టీఏ తన ప్రకటనలో వివరించింది.

పరీక్ష రద్దు నిర్ణయం విద్యార్థులకు, వారి కుటుంబాలకు అసౌకర్యం కలిగిస్తుందని అంగీకరించిన ఎన్టీఏ, జాతీయ పరీక్షా వ్యవస్థపై విశ్వసనీయతను, సమగ్రతను కాపాడేందుకు ఇది తప్పనిసరి అని పేర్కొంది. దర్యాప్తునకు సీబీఐకి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన అన్ని రికార్డులను అందజేస్తామని హామీ ఇచ్చింది.

విద్యార్థుల నుంచి అదనపు ఫీజు వసూలు చేసేదిలేదు.. పాత రిజిస్ట్రేషన్లే వర్తిస్తాయి: ఎన్టీఏ

మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని ఎన్టీఏ స్పష్టం చేసింది. పాత రిజిస్ట్రేషన్ వివరాలే చెల్లుబాటు అవుతాయని, అదనపు పరీక్ష ఫీజు కూడా వసూలు చేయ-ంబోమని తెలిపింది. అంతేగాక ఇప్పటికే చెల్లించిన ఫీజును విద్యార్థులకు తిరిగి వాపసు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డుల జారీకి సంబంధించిన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే అనుసరించాలని, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అనధికారిక సమాచారాన్ని నమ్మవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించింది.

# సర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

## సర్ కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి


## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా ప్రస్తుతం ఆ ఓటర్ల పరిస్థితి, 2002 తర్వాత కొత్తగా జాబితాలో చేరిన వారి అంశాలను పరిశీలిస్తూ 2026 ఓటరు మ్యాపింగ్ చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు 80.65 శాతం ప్రక్రియ పూర్తయిందని, తక్కిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 10 శాతం మంది వచ్చిన వారి వివరాలను సేకరించి ధృవీకరణ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియ కై 1575 మంది బీఎల్ఓలను నియమించామని, అన్ని రాజకీయ పార్టీల నుండి బీఎల్ఏలుగా ప్రతినిధులను నియమించాలని, వారి వివరాలను వీలైనంత త్వరగా అందిస్తే మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ 2 ఫారాలు అందజేస్తామని, ఓటర్లు ఒక దానిని పూరించి సమర్పించాలని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో అవకాశం కల్పించామని వివరించారు. ఓటరు గుర్తింపు కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డబుల్ ఓట్లు లేకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్పులు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 01 అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువత ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్, త్వరలో బిఎల్ఓలు మరియు బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారిని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ ఎంఐఎం నుండి రజియోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నుండి పంకజ్ యాదవ్, బిజెపి తరఫున లింగస్వామి, టిడిపి మల్లికార్జున్, బహుజన సమాజ్ పార్టీ రవికుమార్, యాదగిరి,సిపిఎం నుండి నర్సిరెడ్డి ఆఫ్ పార్టీ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను (కె.పి.జి.హెచ్.ఎస్) బొట్టుగూడ లాగా అభివృద్ధి చేయాలి



## పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక

నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రభుత్వ,జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి వసతులు, విద్యార్థుల సంఖ్యను పరిశీలించగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల బొట్టు గూడలను, మంత్రి తమ కుమారుని పేరిట ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి ప్రతీక్ ట్రస్టు (కె. పి. టి) ద్వారా ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనాన్ని నిర్మించి కల్పించిన సౌకర్యాల కారణంగా అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు జరిగుతున్నవి. పాఠశాలలకు ఆధునిక వసతులతో కొత్త భవనాన్ని నిర్మించడం వలన అడ్మిషన్ల వెల్లువ కొనసాగుతుందని ఈ సంఘటన నిరూపిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలకు ఆధునిక సౌకర్యాలతో భవనాలు ఉంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ఘటన తెలుపుతుంది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 44044 విద్యార్థులు 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్నారు. వీరిలో 89.7% ప్రైవేటు పాఠశాలల్లో, 10.3% ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. నల్లగొండ కార్పొరేషన్ లో 56 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 38 ప్రాథమిక, 3 ప్రాథమికోన్నత, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కావున ఇదే పద్ధతిలో మరి కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలతో భవనాలను నిర్మిస్తే, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు పిల్లల చదువుల భారం తగ్గుతుంది. నల్లగొండ కార్పొరేషన్ లోని 23 డివిజన్ లో ఉన్న రామగిరి మరియు బోయవాడ పాఠశాలలను విలీనం చేసి ఒకే చోట ఏర్పాటు చేస్తే సుమారు 1000 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుంది. 4 వ డివిజన్ లోని కేశరాజు పల్లి, 27 వ డివిజన్ లోని జేబీఎస్, 15వ డివిజన్ లోని చర్లపల్లి, 14 డివిజన్ లోని మర్రిగూడ, 9 వ డివిజన్లోని అక్కలాయగూడెం పాఠశాలలను కె.పి.జి.హెచ్.ఎస్ లాగా అభివృద్ధి చేస్తే ఆయా ప్రాంత విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది అని కోరుతూ రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి (వారి పీఏ ద్వారా) మరియు నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి ల కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పందన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, కోశాధికారి వాణిశ్రీ, కార్యదర్శులు జి బిక్షమయ్య, ఎస్ వెంక రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ నుండి నర్రా శేఖర్ రెడ్డి, నలపరాజు వెంకన్న లు పాల్గొన్నారు.

# మీ ఆదాయం 10 లక్షల దాటిందా ...అయితే గ్యాస్ సబ్సిడీ కట్ ...

## రూ. 10 లక్షల వార్షిక ఆదాయం దాటిన వారికి సబ్సిడీ కట్

## పాన్ కార్డు డేటా ఆధారంగా ఐటీ రికార్డులను తనిఖీ చేస్తున్న వైనం

## అనర్హులుగా తేలిన వారికి మెసేజ్ లు పంపిస్తున్న ఆయిల్ కంపెనీలు


కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వార్షిక ఆదాయం రూ. 10 లక్షలు దాటిన కుటుంబాలకు సబ్సిడీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఇది 2015 నుంచి ఉన్న రూలే అయినప్పటికీ, ఇప్పటివరకు వినియోగదారుల వ్యక్తిగత డిక్లరేషన్‌పై ఆధారపడేవారు. కానీ ఇప్పుడు నేరుగా పాన్ (ఆధార్) కార్డ్ డేటా ఆధారంగా ఐటీ రికార్డులను తనిఖీ చేస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, కేవలం కనెక్షన్ ఉన్న వ్యక్తి ఆదాయమే కాదు.. భార్యాభర్తల్లో ఎవరి ఆదాయం రూ. 10 లక్షలు దాటినా ఆ కుటుంబం సబ్సిడీకి అనర్హమవుతుంది. ఇప్పటికే ఐటీ రికార్డుల ప్రకారం అనర్హులుగా తేలిన వారికి ఆయిల్ కంపెనీలు మెసేజ్‌లు పంపిస్తున్నాయి. 7 రోజుల్లోగా అభ్యంతరాలు తెలపకపోతే ఆటోమేటిక్‌గా సబ్సిడీ కట్ అయి-ంపోతుంది. ఈ నిబంధనల వల్ల సామాన్యులకు లేదా పేదలకు ఎలాంటి ఇబ్బంది లేదు. ముఖ్యంగా 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' లబ్ధిదారులకు ఈ రూల్ వర్తించదు. వారికి వచ్చే సబ్సిడీ యథావిధిగా అందుతుంది.

# అరుణోదయ నాగన్నను పరామర్శించిన ప్రజానాట్యమండలి బృందం

ఖమ్మం, (వార్తా వేదిక సూర్య )

ప్రజాపాటలను తన భుజానికి ఎత్తుకొని ప్రజాపాటకు అంకితమై పాటల బాటసారిగా చివరి కంఠ ప్రజలకే అంకితమై జీవిస్తున్న అరుణోదయ నాగన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను ఈరోజు స్పర్శ హాస్పిటల్ నందు ప్రజానాట్యమండలి బృందం మరియు ప్రజానాట్యమండలి పాటల పెద్దన్న జగనన్న పరామర్శించారు. ప్రజానాట్యమండలి నాయకులు మాట్లాడుతూ నాగన్న ఆరోగ్య పరిస్థితి విషమించి కోలుకున్నాడు అని సంతోషించేలోపే మళ్ళీ వైద్యం చేయించుకోవాల్సిన స్థితికి చేరుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు

ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రజా పాటకు అంకితమైన ఒక ప్రజా కళాకారున్ని గుండె నిండా నింపుకొని కాపాడుకోవడం కోసం వెన్నుదన్నుగా నిలిచినటువంటి ఆయన స్నేహితులు, సహచరులు, అభిమానులు, ముఖ్యంగా నాగన్నను కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్న స్పర్శ భాస్కర్ లను హృదయపూర్వకంగా అభినందించారు. నాగన్నను పరామర్శించిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ జిల్లాఉపాధ్యక్షులు కే నరేంద్ర, చరణ్ జిల్లా నాయకులు లింగయ్య ఉపేందర్ గోపాల్ రావు వీరబాబు కరకపల్లి రాయమల్లు తదితరులు ఉన్నారు



# దేశవ్యాప్త బంద్ మూతపడ్డ మెడికల్ దుకాణాలు




**రామన్నపేట, మే 20 (వార్తా వేదిక సూర్య) :** నేటి దేశవ్యాప్త బందులో పాల్గొన్న రామన్నపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట అసోసియేషన్ సభ్యులు తమ మెడికల్ దుకాణాలను మూసివేసి అల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మద్దతుగా నిలిచారు. ఆన్లైన్ ఫార్మసీలను రద్దుచేయాలని, కార్పొరేట్ సంస్థలకు అధికమొత్తంలో భారీ డిస్కౌంట్ నిలియవేయాలని, నాణ్యమైన మందులనే విక్రాయించాలని ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్న దేశవ్యాప్త 14 లక్షల కెమిస్టుల సమస్యలపై పరిష్కారం డిమాండ్ చేస్తూ నేడు దేశంమొత్తం బందుకు పిలుపిచ్చిన విషయం విదితమే. రామన్నపేట మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు కేంద్రం చర్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు రమేశ్ మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ సభ్యులు మాలిక్, నరసింహ, కరుణాకర్, రాజశేఖర్, రామేశ్వరం, రాంప్రసాద్, నగేష్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఎంపీడీవోను కలిసిన టీఎన్జీఓస్ ప్రతినిధులు



**మహేశ్వరం, మే 20 వార్త వేదిక సూర్య :** టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ ప్రతినిధులు బుధవారం మహేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీమతి ఎన్. శారదమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శారదమ్మకు యూనియన్ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ అధ్యక్షులు టి. శ్రీధర్ రెడ్డి, కోశాధికారి జి. అమృత వర్షిణి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయ పరిపాలనా సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ఎంపీడీవోతో చర్చించినట్లు తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సహకరిస్తామని శారదమ్మ హామీ ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయాల్లో సౌకర్యాల మెరుగుదల, పరిపాలనా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విఓఏ సమస్యలను పరిష్కరించాలని మహిళ సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా



**మోత్కూరు, మే 20 (వార్త వేదిక సూర్య):** గ్రామ సంఘం అసిస్టెంట్ల (వివోఏ) ల సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మోత్కూరు మండలమహిళ సమాఖ్య కార్యాలయం ముందు ఆ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు అనంతరం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు బండ రామ నర్సయ్య మాట్లాడుతూ వి.ఓ. ఏ.లకు కనీస వేతనం 20,000 రూపాయలు ఇవ్వాలని,వివో ఏ పర్వత కలిగి ఉన్న వారికి సీసీలుగా పదోన్నతిగా అవకాశం కల్పించాలని, జీవో నెంబర్ 58 ని సవరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వివోఏ లకు ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని, హెచ్ ఆర్ పాలసీని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి.బండి మానస, నాయకులు పబ్బు రజిత, బర్రె రాము,కొమ్మలపల్లి సంధ్య, బుశిపాక దేవేంద్ర ,నల్ల పోగుల రాజేశ్వరి, విజయలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో హెరిటేజ్ వాక్ నిర్వహణ

**- మండల పంచాయతీరాజ్ అధికారి రవీందర్ రెడ్డి**






**మహేశ్వరం మే 20 వార్త వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కొనేరి మెట్ల బావి వరకు పర్యటన చేపట్టి, అనంతరం శివగంగా ఆలయం నుంచి గడికోట ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరుతున్న బావి పరిశుభ్రత, పరిరక్షణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, జిల్లా పర్యాటక అధికారి ఎస్. ప్రభాకర్, ఆర్కియాలజీ అధికారి సుభాష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధికారులు పాల్గొన్నారు. అలాగే మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ కుమార్తో పాటు గ్రామప ంచాయతీ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హెరిటేజ్ వాక్ ద్వారా మహేశ్వరం ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, పురాతన బావుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# తప్పిపోయిన బాలుడిని చైల్డ్ వెల్ఫేర్ కేర్ హోంకు అప్పగింత

**మోత్కూరు, మే 20 (వార్త వేదిక సూర్య): .** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 19న రోడ్లపై తిరుగుతున్న ఓ బాలుడిని మోత్కూరు పోలీసులు గుర్తించి మరోసారి మానవత్వం చాటుకున్నారు.ఆ బాలుడు తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఓ బాలుడు దుకాణాల వద్ద తిరుగుతూ ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన మోత్కూరు పోలీసులు బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకుని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. బాలుడు తన పేరు బోగి అభి (12), తన తల్లి పేరు లక్ష్మి అని మాత్రమే తెలిపారు. తన తల్లితో కలిసి జనగామ నుంచి బస్సులో మోత్కూరుకు వచ్చానని, చిన్నపిల్లల వస్తువులు విక్రయిస్తూ ఉంటామని తెలిపారు.అనంతరం తల్లి కనిపించకపోవడంతో దుకాణాల వద్ద తిరుగుతున్నానని బాలుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. బాలుడు మైనర్ కావడంతో పాటు పూర్తి వివరాలు తెలియకపోవడంతో, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతడిని బుధవారం భువనగిరి చైల్డ్ వెల్ఫేర్ కేర్ హోంకు తరలించారు .బాలుడి తల్లిదండ్రుల వివరాలు సేకరించి వారిని గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మైనర్ల విషయంలో తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించే పిల్లల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు కోరారు.



# ఆన్ లైన్లో మందులను క్రయ, విక్రయాలను నిషేధించాలి

**- కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్**

**మోత్కూరు, మే 20 (వార్త వేదిక సూర్య):** ఆన్ లైన్ లో మందుల క్రయ, విక్రయాలను అమ్మకాలను నిషేధించాలని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బుక్క చంద్ర శేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఆన్ లైన్ లో మందులను క్రయ, విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కెమిస్ట్ , డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట అసోసియేషన్ ఆధ్వర్యంలో మోత్కూరులో మెడికల్ షాపులను బంద్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ క్వాలిఫైడ్ డాక్టర్లు సూచనలు లేకుండా మందులను ఆన్ లైన్ లో అమ్మకాలను నిర్వహిస్తే ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడైనా క్వాలిఫై డాక్టర్లు లేని చోట మందులు అమ్మకాలను నిర్వహిస్తే ప్రజలకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆన్ లైన్ మందులను అమ్మకాల వల్ల గ్రామీణ , మున్సిపల్ కేంద్రాలలో నిర్వహించే మెడికల్ షాపులు గిరాకీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆన్ లైన్ మందుల క్రయ,విక్రయ వలన విచ్చలవిడిగా నిషా,నిద్రమత్తులతో యువతకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. డాక్టర్ల చిట్టి లేకుండా మందులు అమ్మ వద్దని అనే నిబంధన ఉ న్నప్పుడు ఆన్ లైన్ లో మందులో విక్రయాల విషయంలో ప్రభుత్వం ఏలా అనుమతిస్తుందని ప్రశ్నించారు. ఈ ఆన్ లైన్ మందుల విక్రయాల వల్ల దేశంలో ఉన్న 10 లక్షల మంది మందుల వ్యాపారులు అనేక రకాలుగా నష్టపోతున్నారని, ఆయా షాప్ లో పనిచేసే కుటుంబాలు సంఖ్య 1.50 (ఒక కోటి 50 లక్షలు) మంది నిరుద్యోగ యువతగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ఆన్ లైన్ మందుల క్రయ, విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట అసోసియేషన్ మండల కార్యదర్శి బత్తుల అవిలయ్య, కోశాధికారి ఎం.యాదగిరి, మండల కెమిస్ట డ్రగ్గిస్ట అసోసియేషన్ నాయకులు నవీన్ రెడ్డి, వసీం అక్రమ్,బుక్క శ్రీనివాస్, ఎం.డి. అజ్గర్ అలీ,ఎం. శ్రవణ్ కుమార్, బి.సాయి, పి. బిక్షపతి, ఎం చంద్రశేఖర్, పురుగుల రమేష్, పి. స్వామి బి.వెంకట్, ఆర్.శ్రీనివాస్,బంధారపు శేఖర్, నల్ల సందీప్, శ్రీపతి, జనార్ధన్, చంద్రమౌళి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్లగొండ బ్యూరో, మే 20 (వార్తా వేదిక సూర్య ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బి.ఏ.ఎస్) క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే బి.ఏ.ఎస్ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో బి.ఏ.ఎస్ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి బి.ఏ.ఎస్ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



నల్లగొండ పట్టణం లోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో బి.ఏ.ఎస్ స్కీం అమలు చేయాలని కోరారు 1. ఎస్పిఆర్ స్కూల్, 2. ఎంవిఆర్ స్కూల్, 3. ఏకలవ్య స్కూల్, 4. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్, 5. లిటిల్ ఫ్లవర్ స్కూల్, 6. నారాయణ స్కూల్, 7. శ్రీ చైతన్య స్కూల్, 8. గౌతమ్ మోడల్ స్కూల్, 9. వేదాంత స్కూల్, 10. గీతం మోడల్ స్కూల్, 11. మూర్తి స్కూల్, 12. స్రవంతి స్కూల్, 13. విపస్య స్కూల్, 14. ఓక్ ట్రీ స్కూల్ దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి బి.ఏ.ఎస్ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ జిల్లా నాయకులు, మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 354
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి || గురువారం , మే 21, 2026 ||

## మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్‌ను కలిసిన శ్రీనివాస్



**మోత్కూరు, మే 20 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ ను బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ ఫోటో చిత్రాన్ని ఆయనకు శ్రీను బహుమతిగా అందజేశారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- భాజపా డిమాండ్



**మోత్కూరు , మే 20 ( వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని మార్కెట్ కు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెను వెంటనే కొనుగోళ్లను చేయాలని బాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో పేరుకుపోయిన ధాన్యం రాశులను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించిన ధాన్యాన్ని కొనుగోళ్లను ఆలస్యం చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వర్షాలు రానున్నాయని ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు నన్ను మాసిరెడ్డి, భాజపా పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం,అన్జేపు సత్యనారాయణ, బద్దం మహేందర్ రెడ్డి, దొంతరబోయిన సత్యనారాయణ , బద్దం విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నూతన ఎంపీడీవో ను కలిసిన సర్పంచ్ నవీన్



**మహేశ్వరం మే 20 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ శారద బాధ్యతలు స్వీకరించినందున మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,పాలక వర్గ సభ్యులు కాకి పరమేష్, ఆకుల వీరిబాబు, మహమ్మద్ అజాం, నాయకులు జటావత్ హనుమంత్, ఆవులకాడి శ్రీశైలం, వత్తుల సన్నీ కుమార్, బొమ్మనమైన బాబు పంచాయతి కార్యదర్శి ఎస్ .సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శారద,ని మండల పంచాయతి అధికారి ఎన్, రవీందర్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ,




# గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్

**- ఫలించిన టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఇ.టి.ఎల్.ఎ కృషి**

**- నగదు రహిత హెల్త్ కార్డులు ఇవ్వడానికి అంగీకరించిన ప్రభుత్వం**

**మహేశ్వరం మే 20 వార్త వేదిక సూర్య :** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించటం కోసం హెల్త్ కార్డ్స్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఆవుల సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ సందర్భాలలో ఉన్నతాధికారులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలకు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా పరిషత్ పాఠశాలలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలో పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయులకు కూడా హెల్త్ కార్డ్స్ సౌకర్యం కల్పిస్తూ మంగళవారం నాడు మెమో నెం.373 9367 తో ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురుకుల ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డ్స్ జారీ చేయుటకు కావలసిన వివరాలు ఉన్నతాధికారులు వెంటనే ఉపాధ్యాయుల నుండి సేకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సాంఘిక సంక్షేమ శాఖ



మంత్రి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, ఎస్సీ గురుకుల కార్యదర్శి ఇతర ఉన్నతాధికారులకు టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఇ.టి.ఎల్.ఎ రాష్ట్ర



అధ్యక్షులు డాక్టర్.ఆవుల సైదులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం మే 20 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్, మీర్‌పేట్, ప్రాంతాలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలపై అధిక భారం పడుతున్న ప్రాపర్టీ టాక్స్‌లను తగ్గించాలని కోరారు. అలాగే బడంగ్‌పేట్ ప్రాంతంలో 33 కేవీ హై టెన్షన్ లైన్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని, బలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు.



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పబ్లిక్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అల్మాస్‌గూడ ప్రాంతంలో కన్వర్షన్ గ్రీన్ జోన్ రెసిడెన్షియల్ జోన్‌కు సంబం ధించిన హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా స్లమ్ ప్రాంతాలలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి 20 లీటర్ల ఉచిత మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు సంబంధించిన ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు, హామీ



ఇచ్చినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కాలనీల అసోసియేషన్ సభ్యులు, బడంగ్‌పేట్--మీర్‌పేట్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన దివ్యాంగుల ఫోరం

**వలిగొండ : మే 20( వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి. విశ్వవి ద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు కలిశారు. దివ్యాంగులు ఎదుర్కొం టున్న అనేక సమస్యలు , కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, ఆర్థిక మరియు స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు కల్పిచాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరింది రాష్ట్రంలో దివ్యాంగులు ఎన్నో సమస్యలతో చాలా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసు కెళ్లడం జరిగింది.

వచ్చే క్యాబినెట్ మీటింగ్ లో వికలాం గుల విషయాలను చర్చించి వారికి ఏర్పా టు చేసిన 2016 దివ్యాంగుల చట్టం పూర్తి స్థాయిలో అమలుచేసి ఉపాధి అవకాశాలు పెంపు, విద్యలో ప్రత్యేక సదుపాయాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల అమలు, స్వయం ఉపాధి పథకాల బలోపేతం, ఐటీ పరిశ్రమ రంగాలలో దివ్యాంగులకు అన్ని రకాల అవకాశాలు కల్పించాలని మంత్రి దృష్టికి కతీసుకెళ్లడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు దివ్యాంగుల స మస్యల పై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూ షణం . విశ్వ విద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ , రాష్ట్ర విశ్వవిద్యాలయల ఫోరం సభ్యులు వేణు గౌడ్,



వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వంశరాజ్ రామచంద్రం, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్ షార్ట్ సర్క్యూట్ తో స్టాటర్లు , మోటార్ వైర్లు ధ్వంసం



**ఆత్మకూరు (ఎం), మే 20,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్ షార్ట్ సర్క్యూట్ తో స్టాటర్లు , మోటార్ వైర్లు కాలిపోయాయి . మంటిపల్లి వెంకటేష్ , సారాజి మల్లేష్ , పాలగాని కళమ్మ , సారాజి మధు సంబంధించిన వారివి మొత్తం పూర్తిగా కాలిపోవడం జరిగిందని బాధితులు తెలిపారు . బాధితులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో మంటలు రావడంతో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ కి సమాచారం అందించడంతో వారు వెంటనే ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్ తో మంటలను ఆర్పారు . ఫైర్ ఇంజన్ రాక ముందు మంటలను ఆర్పడానికి మంటిపల్లి వెంకటేష్ , నాయిని యాదిరెడ్డి , జినుకల నర్సింహ సహకారంతో తీవ్ర ప్రయత్నాలు చేసిన లాభం లేకపోవడంతో సర్పంచ్ కి సమాచారం అందించామని తెలిపారు . సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల పైననే నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు .




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**